ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం, 24-10-1976

దశావతారాలు

(గతవారం తరువాయి)

"నమస్తే" వినయంగా గేటుముందు నిలబడి చేతులు కట్టుకున్నాడు మన్నారు కంపౌండర్.

"వస్తాండింటికి కారు తీసుకురా అన్ని డ్రైవర్‌తో లేని "నమస్తే" అంది కంపౌండర్ వంకచూసి.

గది మాడరన్‌గా హూర్చబడింది. ఎదురెదురుగా కుర్చీలు ఇవ్వడు డాక్టర్లకే సరివడే ఎక్విప్‌మెంట్ ఉంది.

"పేషేంట్స్ వచ్చేటు వంపమంటా తమ్మా?"—

"పంపించు"— అంది.

"నమస్కారం డాక్టరమ్మా! బిడ్డకి జ్వరంపంది ఒకటే వాంతులు ఏంతంట లేదు" అంది ఒకామె.

"ఏకోవనాలు కూడానా?"—

"అవమ్మా!— అతి వినయంగా జవాబిచ్చింది.

"అయితే మరోవారం ఇంట్లోఉంచు కోవల్సింది. నే చేసేదేంలేదు. బిడ్డను డ్రెసింగ్ చేసింది.

కుర్చీలో పాంతం కూర్చోకుండానే మరో కేసు. శ్రీధర్ ఒకటీ చూడలేదు. సుజాత డామ్‌డజ్ అయిపోయింది.

అలవికి పీరసంగా అయిపోయింది సుజాత.

"అమ్మా! మీ కారువచ్చింది.కంపౌండర్ వచ్చి చెప్పేడు.

ఏం చేయమంటూరన్నట్లుగా శ్రీధర్ వంక చూసింది.

"యూకెన్ గో! అయిదింటికల్లా వచ్చేయంతి".

వస్తానంటూ హేండ్‌బేగ్ తీసుకుని బయటికి వచ్చింది.

సాయంకాలం అంత రద్దీగా లేదు. ఏవో నవల చదువుకుంటూ శ్రీధర్ కూర్చున్నాడు వంటరిగా.

"హలో! ఏంచేసేరు పన్నెండు" గంటలనుంచి ఇప్పటి వర కూడె అన్నాడు.

నవ్వింది ఒకవుగా కాని జవాబివ్వ లేదు.

హేండ్ బేగ్‌లోంచి "పేపో టాబ్ లెట్స్ వేసుకుని కూజాలో నీళ్లు గ్లాసులో వరేసుకుని తాగింది.

"తలనొప్పా"—

"యస్"— అంది నూటిగా చూడ కుండా.

"అయితే ఏమాత్ర వేసుకున్నారు" జవాబీయలేదు.

స్టెత్ తలగించుకుని ఆమె దగ్గిరగా వచ్చి చెయ్యి పట్టుకుని" అరే చాలా జ్వరంగా ఉందే? డాక్టరవి కదూ తెలియదులేదా? కోపంగా ప్రశ్నించేడు.

"జ్వరముందని తెలుసు. ఇంట్లో వంటరిగా పడకుంటే మరింత ఆలోచనలతో ఎక్కువైపోవచ్చునని భయంతో రిలీఫ్‌కోసం వచ్చేను"—

లేచి వెళ్ళి ఇంజక్షన్ తీసుకొచ్చి ఆమెకిచ్చి మృదువుగా రబ్‌చేస్తూ. రాత్రి భోజనం మానేయండి." అన్నాడు

"ఇంతకీ, మీరిచ్చిన ఇంజక్షన్ ఏమిటి? ఆత్రంగా అడిగింది.

"అది మీ కనవసరం! నేను చెప్పను అయినా ఎలా ఉంది నీ ట్రాంక్విలైజర్ ఎఫెక్టు"? ఎప్పటి మంచి ఈ అల వాటు.

"జీవితం అంటే అర్థం తెలిసినప్పటి నుంచి డాక్టర్!"—

"యంగ్ లేడీ! నిజాలనెవరూ అంత తేలికగా చెప్పరని నాకుతెలుసు. యూనివర్సిటీ గోల్డ్‌మెడల్ స్టూడెంటివి. డాక్టరువి. నీ తెలివి, వైద్యం అంతాగంటలో గమనించేను. నీవేమిటోకూడా అనవ కాలంలో జాతకంలా చెప్పేస్తాను"—

"ఇంపాజిబుల్"— అంది నిరా శగా.

సంగీత, సాహిత్యాలమీద ఇంట్రస్ట్ ఉందా?"—

"సంగీతం పాడేనంటే గాడిదలు వస్తాయి. సాహిత్యంమీద అసక్తి ఉన్నా రాణించగలనన్న నమ్మకం లేదు"—

పక్కుమని నవ్వేను. తనుక్కుమీయి వలువరుసు.

* * *

"ఏమ్మా! ఎలా ఉంది నీ కొత్త జీవితం? శాంతినగర్‌లో ఫ్లైట్ జేరాం కొచ్చింది. నర్సింగ్‌హోమ్ ప్లాన్ ఒక సారి చూసేవంటే రేపే ఇంజనీరుగారు వస్తారు" మనోహర్‌రావ్ గారన్నారు.

"మీఇష్టం నాన్నా! ప్లాన్ అంటూనా నా కన్నా అమ్మకి బాగా తెలుసుగా" అంది.

"వాకేం తెలుసునమ్మా! మీ మామ్మ గారో, మీ డాక్టరుగారో సలహాలివ్వగల సమర్థులు పాటించు. అయినాయిది లాస్ట్ వర్డ్సు" నిదుగుగా వెళ్ళిపోయింది.అనుప మ.

"చేకిట్ ఈజీ! మైడియర్ సుజా! డాక్టర్ శ్రీధర్‌ని కన్సల్ట్‌చేద్దాం" అనుమ యించేను మనోహరరావ్‌గారు.

అన్ని వింటున్న మామ్మ, "సుజా! నర్సింగ్‌హోమ్ మాట ఎలాఉన్నా, నీ పెళ్ళి గురించి ఇరవయిన ఆలోచించు అంటూ మందలించింది.

"అలాగే మామ్మా! ఆవిత ఆనందం" కోసం వచ్చి అబద్ధం ఆడింది.

* * *

డాక్టర్! ఇవాళ మా ఇంటికోసారి రావాలి" అంది సుజాత.

"వాకెవండర్! ఏదాదిలో ఒకసార రయిన రమ్మని పిలవని నువ్వు అహ్వా నించడమేమిటి?—

"వస్తారా! రారా! కోపంగా అడి గింది.

"రానండీ!— కవ్వించేడు.

"రిజిగ్నేషన్" పెంకెగా జవాబిచ్చింది

అవునుమరి! ప్రాక్టిస్ నేర్చేపనుగ్నాన్, నన్ను మించిపోయావ్ అంత కన్నా ఏంచేస్తావ్?" నేనేదో తీహంచే మళ్ళీ కవ్వించేడు.

"సారీ!"— అంది తలవంచుకుని.

"అయామ్ సారి! నీ మనసు నొప్పించినందుకు. ఈవేళ అతి మనసు వుతో నిన్ను కవ్వించాలన్పించింది. ఈ నల్లచీర ఈ ఏరాదిలో నువ్వు కట్టు కోవడం నేగమనించలేదు. నీ కెంతో బాగుంది."—

సరిగ్గా కొత్తగా కొని కట్టుకున్న రోజున రామకృష్ణ ఇవేమాటలు,ఇలాగే అన్నారు.

"అయితే ఒకకోరిక! ఇవాళ మన్నా మా యింటికి రావాలి. మాకుటుంబ రమ్మని గొడవ చేస్తోంది."—

"వదండి పోదాం!" అంటూ లేచి నిలబడింది.

డిస్పెన్సరి వెనకాలే ఇల్లు. రంగు రంగుల రంగవల్లులూ రమ్యంగా తీర్చి దిద్ది ఉన్నాయి.

బంతులూ, చేమంకులూ, రాలియాలూ గులాబీలు, క్రోటన్స్ చెట్లు వేలం పెర్గిగా ఉన్నాయి. విరజాజి పందిరి నిండా పువ్వులు విరగబూసి స్వాగత మిస్తున్నాయా అన్పిస్తున్నాయి.

ఎవరో 'ఇంటి ఇల్లాలు' అనుకుంది మనసులో.

"సుజా! ఎవరొచ్చారో చూడూ!"— లోపలినుంచి కుందనంబొమ్మలాంటి యువతి ఎదురు నిలబడి కన్నుకొని "నమస్తే" అంది జాలం చూస్తూ.

"ఓ అమ్మాయి మీ నా దూరపు బంధువు "శారదోలి పదన" అని ఉపిత అయా నేవాం.

"కూర్చోండి ఎక్కడ మామయ్యా, అవిడలా నిలబడే ఉన్నారు. కూర్చో మనడు" అంటూ లోపలికి వెళ్ళిపోయింది అత్యంత లక్షణికంగా అలంకరించ బడ్డ ఇల్లు. అతి విలువఅయిన తైలవర్ణ చిత్రాలు మూలగా టేబిల్‌మీద సిరాలే. మరో టేబిల్‌మీద మనిషిని మించిన అందమయిన శ్రీధర్ ఫోటో. దేవేంద్ర నిలయంలా ఉంది ఇల్లు.

ఒక రాళ్ళకి మధ్యలో. నడ్డభాగాలు మంగళసూత్రాలతోనాటు నుదుట నిండ యిన కుంకుమా వివాహిత అని చెప్తు న్నాయి.

"శుభ భర్తగారేం చేస్తుంటారు?" యువలావంగా అడిగింది. శ్రీధర్‌ముఖం ఎర్రగా అయిపోయింది.

దాని మొగుడు వాడాకరోగ్. ఇంజ నీరు. వాడిరన్నా పరేళ్ళు పెద్దయిన శ్రీ వ్యామోహంలోపడి ఈ బంగారు తల్లిని వదిలేసేడు. ఆ రోగ్ పేరు రామ కృష్ణ"—

రా మ కృ ష్ణ అంటూండగానే ఫెయింట్ అయిపోయింది.

"సు జా తా!" గావుకేక పెట్టేడు శ్రీధర్.

(మిగతా 4వ పేజీలో)

భూగోళంకుజగ్రహంలాగే మారుతుంద!

బ్రిటిషు శాస్త్రవేత్త లార్థర్ ప్రసిద్ధ వైన్సు కథా రచయిత 1951 నుంచి ఈయన 50 పుస్తకాలు వ్రాశారు. వీటిలో "రెండెస్టా ఫర్ రామ్" 2001 ఒడిస్సీ" అతి ప్రసిద్ధ గ్రంథాలు డాక్టర్ క్లార్క్ ప్రస్తుతం సిలాని. శ్రీలంక నివాసి.

వైకింగ్-1 వ్యోమ నౌక అంగారకు డియా వైపుకి(బంగారుమైదానంలో)లో దిగింది. ఆ ప్రాంతానికి భగోళ శాస్త్ర జ్ఞులు ముద్దుగా పెట్టుకొన్న పేరు లది. అక్కడ బంగారం దొరుకుతుందని కాదు దాని అర్థం. బంగారం కంటె విలువైన విజ్ఞాన సమాచారం కోసం వైకింగ్ అక్కడ దిగింది.

ఇలాంటి సమాధిమైన శాస్త్ర పరిశో ధనలు ఒక నాటికి కోట్లాది మానవులను ఎలా కదిలించ గలవు, సరికొత్త పరిశ్ర మల స్థాపనకు ఎలా తోడ్పడ గలవు. అనే విషయం సామాన్యులకు బోధపడక పోవచ్చు. ఇలాంటివతకాలకు వెచ్చించే కోటానుకోట్లా వాల్లకోస్యాలు, పాఠ శాలలు, ఆస్పత్రులు, రోడ్లూ వగైరా నడుపాయాలను ఎందుకు ఏర్పాటు చేయ గూడదని సామాన్యుడు ప్రశ్నించటం సహజం.

అయితే, ఈ ప్రశ్నలకన్నిటికి సమైన జవాబులు రాబట్టాలంటే మరి రెండు శతాబ్దులైనా పట్టవచ్చు. వైజ్ఞా నిక రంగంలో సాధించే ప్రతి విజ్ఞ యమూ, చివరకు నరల మనిషి కోటి సౌభాగ్య, సుఖ శాంతులకు తోడ్పడ గల దని శాస్త్రజ్ఞుల నమ్మకం. గత చరిత్రే ఇందుకు ఆధారం. ఒక్కొక్క సంద ర్భంలో చరిత్రం వెంబడే దక్కుతుంది.

ఆర్థర్ సి. క్లార్క్

అయస్కాంతంలో పాలుపే జరిపిన తొలి ప్రయోగాలు అతీంద్రియం పలించాయి. ఆ ప్రయోగాల నుంచి టెలిగ్రాఫ్, ఎలె క్ట్రిక్ మోటార్లు కొలవి సంవత్సరాల లోనే అవతరించాయి. ఒక్కొక్క సారి కథంత అలస్యమవుతుంది. కొలంబస్ యాత్ర మానవ జాతి చరిత్ర గతినే మార్చివేసింది. అయితే ఇది జరగటానికి కొన్ని తరాలే పట్టింది.

మారు సంవత్సరాల క్రితం, అమె రిక కెలిఫోర్నియా కనిపెట్టిన తరువాత శాస్త్రజ్ఞుని దృష్టి అంగారక గ్రహంపై పడింది. 1877 లో కుజగ్రహంలో 'కాలువలు' ఉన్నట్లు కనిపెట్టటంతో కుజ గ్రహంలో నాగరికత గురించిన ఊహాగానాలకు అనంతాన్యాంగా పుష్కలాలు చెలువొందాయి. రకరకు పత్రికా వ్యాసాలు, పుస్తకాలు వెలువడ్డాయి. కుజుని గురించి మనం వింటున్న కాల్పనిక గాథల కంటె ఈ దృశ్యాలు మహోద్యుతంగా ఉన్నాయి.

అంగారక గ్రహానికి ఎంత దగ్గరలో ఉండి పరిశీలన చేసినప్పటికి అక్కడ ప్రాణి కోటి ఉన్నదీ లేనిదీ తెలుసు కోవటం సాధ్యం కాదు. ఆ గ్రహం మీద దిగటం ఒక్కటే మార్గం. ఇందులో రెండు ఎలక్ట్రానిక్ లెబొరేటరీలతో, ఒక ఆటోమాటిక్ బయాలజీ లేబరేటరీలో వైకింగ్ కుజ గ్రహంమీద దింపారు ఈ బయాలజీ లేబరేటరీ ఒక బిస్కట్ డబ్బా అంత ఉంటుంది. ఇంత చిన్న పెట్టెలో 40,000 శాస్త్ర పరికరాలు ఉన్నాయి.

ఈ అద్భుతమైన సూక్ష్మయంత్ర పరికరాలు కొలది సంవత్సరాలలోనే మానవులకు ఉపయోగపడవచ్చు ఏ పరిశరం అయినా కోస్తాళ్ళువాడుల లోకి వచ్చిన తరువాత దాని పుట్టు పూర్వోత్తరాలను సూక్ష్మంగానే మరిచి పోతుంటారు. నేను, మీరూ కూడా. అకాంటెంట అ మాటకొస్తే ఒక పిల్లవాడు, గ్యాసోలీ ఉపయోగిస్తున్న ఆశ్చర్యకరమైన చిన్న సాధనం కాల్క్యులేటర్. ఎంత సిద్ధ కెళ్ళకైనా క్షణంలో చేసిపెడుతుంది ఇది. ఇప్పుడు దిన్ని ఉపయోగిస్తున్న వారు ఇది ఎలా పుట్టింది. అని అడగరు. అంతరిక్ష యానంలో నేవిగేషన్ కోసం దిన్ని మొదట రూపొందించిన విషయం ఎంత మందికి తెలుసు?

అయితే, ఈ సాధనం ప్రపంచంలో పని శాతం మంది కంటె మించి ఉప యోగించుకొన తెలనవచ్చు. కాని ఆహారం, నీరు వంటి జీవిత మౌలిక అవసరాలు అందరికి కావాలి. ఇలా కంలో పిటి కోసం గాలించే రకరకాల ఆధునిక సర్వే పరికరాలు వ్యోమ పరి శోధన నుంచి ఆవిర్భవించి నట్టివే. అంగారక లోకంలో పాణి కోటి కోసం గాలింపటమూ, ఇలోకంలో ప్రాణి మనుగడకు కావలసిన వాటి కోసం అన్వేషించటమూ రెండూ ఒకే విధమైనవి. ఈ రెండు రకాల అన్వే షణల లోనూ సమస్యలు ఒకే రకమైనవి.

వ్యోమ యుగారంభంలో, శూన్య రక్షణ చేసే కెమెరాలు, ఇతర శాస్త్ర పరికరాలు ఇలోకంలో వంటలు. టివి మనుషులు, మంచు కప్పులు, సాగర గర్భ సంపదలు వగైరాలను గురించిన సమగ్ర సమాచారం తెలిపాయి. ఇంకా తెలుపుతూనే ఉన్నాయి. ఇందు కోసం అమెరికా జాతీయ వ్యోమనౌక (నాసా) లో వందలకొద్ది ఉపగ్రహాలు - ఆర్బిటర్స్ ప్రయోగించింది. జాతీయ రెండు ఉపగ్రహాలు భూగోళంలో ఆర్థిక వనరులకు సంబంధించిన అమూల్య సమాచారాన్ని అందించగల ఫొటోలు ప్రచారం చేశాయి. ఈ సమాచారాన్ని చాకలో ఏ దేశమైన పొందవచ్చు. ఇప్పటికే పలు వర్ధమాన దేశాలు ఈ సమాచారం వినియోగంతో తమ సహజ వనరులకు సంబంధించిన వ్యూహాలు తయారు చేసుకోగలిగాయి. విమానాలద్వారా ఈ పరిశీలన జరిపా లంటే ఎంతో ఖర్చుచేయవలసి వచ్చేది.

ఒక ముఖ్య విషయం - కుజ లోకాన్ని పరిశీలిస్తున్నామంటే మన ఇలోకాన్ని పరిశీలిస్తున్నట్టే. ఈనాడు కుజ పరిశీలనలో మనం తెలుసుకొన్న విషయాలు ఇలానికి భూ లోక వాసులకు జీవన్మరణ సమస్యలు కానవచ్చు. ఈ విషయం ఆశ్చర్యం కలిగించవచ్చు. ఈ క్రింది విషయా లను పరిశీలిద్దాం.

అంగారక వాతావరణం చాలా పరుకు బొగ్గుపులుసు వాయువుతో కూడినట్టిది. అతి పలుచనైనది. దీని సీసనం భూవాతావరణపు పీడనంతా మారిలు ఒక వంతు ఉంటుందని కొన్నేళ్ళుగా మనకు తెలుసు. దీ ని అర్థం, కుజ వాతావరణంలో కొంచెం నీరు ఉన్నా (కుజ మధ్య రేఖవద్ద మిట్ట మధ్యాహ్న సమయంలో అప్పు మరి కన్నా ఇంకా పోవచ్చు) ద్రవ రూపంలో ఇక్కడ నీరు ఉండే అవ కాశంలేదు. కుజ లోకంలో మేఘాలు, ఎరుపు ప్రాంతాలు ఉన్నాయి. గాని నదులు, సరస్సులులేవు. సాగరాలు అంతకంటెలేవు. అయితే, శాస్త్రజ్ఞులకు ఆశ్చర్యం కలిగించిన అంశం-అంగా రకుని మించివున్న కారి పొడిలో ఎండిపోయిన మొగానులు. అతివాసల వల్ల కోటులకిని ప్రహ్మాండమైన లోయలు వస్తున్నాయి. ఇప్పుడు ఆ లోకం సహారా ఎడారికంటె మించిన

(మిగతా 5వ పేజీలో)

కాటు

కొడాకీపేట రైల్వేస్టేషన్!

కొద్ది సేపటిలో ఏదో రైలు వచ్చే సూచనగా సిగ్నల్‌కెళ్ళ పాలిపుంది. ప్లాట్‌ఫారమ్ నిండా జనుల గొన్నే రాల సంతగా జనం నిలబడి రాలోయే రైలు కోసం ఆత్రుతగా నిరీక్షిస్తున్నారు.

ఫుల్ రెండు నిమిషాల్లో రైలుండి రాకపుడిలా రంతో చేస్తూ దూరంగా వున్న పలువు తిరిగి అందరి దృష్టి పథంలోకి వచ్చేసింది. చూస్తుండగానే తన భారీ శరీరాన్ని భారంగాలాక్కుంటూ వచ్చిన రైలింజను పెద్దగా సిబార్సి స్టేషన్‌లోకి వచ్చి ఆగింది. ఆగీ ఆగ డంతోనే జనం ప్రవాహంలా వచ్చి రైలును చుట్టేశారు. ఒకరినొకరు తుమ్ముకుంటూ, ప్రోసుకుంటూ ప్రయా ణీకులు రైలు పైకెగబడ్డారు.

కొంతసేపటివరకు అక్కడకూలీల అరుపులు, ప్రయాణీకుల హడావిడి తప్ప మరింకేమీ విన్పించలేదు.

మరో పదినిమిషాల్లో రైల్లోని అన్ని కంపార్టుమెంట్లూ ప్రయాణీకులతోనిండి పోయాయి. అయినా యింకా సగం పైగానే క్రింద మిగిలిపోయారు జనం.

ఇంతలో రైలు కదలడానికి గంట కొట్టారు. మరునిమిషంలో గార్డు విజిల్ వేసి పచ్చ జండా చూపారు. అంత వరకూ ఆయాసం తీర్చుకుంటున్నట్లుగా వుండిపోయిన రైలింజను భారంగా నిట్టూర్చి పొగలు గ్రక్కుతూ కదల డాని కుపక్రమించింది.

అదే సమయంలో చేతిలో చిన్న బ్రంకు పెట్టెతో హడావిడగా పరిగెత్తు కొచ్చి చటుక్కున నె కెండ్ క్లాసు పెట్టెలో దూకాడు చంద్రం. అలసిపో దాదాపుగా ఇరవై రెండు సంవత్సరా లుండవచ్చు. కాని పరిశీలనగా చూస్తే అంత వయస్సున్నట్లనిపించదు. అతి సామాన్యమైన పాంటూ, షర్టూ ధరిం చాడు. లేత మొహం, ఎర్రబడిన కళ్ళు చింపిరి జుట్టు గాలికి చిందర వందరగా నుదురును కప్పేస్తోంది.

• అతని ముఖం అలసినట్టుగా వాడి పోయి వుంది.

చంద్రం ఎందుకో కంగారుపడుతూ పెల్ల పెల్లగా దూరమౌతున్న స్టేషన్ లోని మనుషులవంకా, మెసిల్పోతున్న పరిసరాల వంకా నిశితంగా చూసి తరు వాత లోపలికెళ్ళి ఖాళీగా వున్న సీట్లో ఓ మూలగా. కిటికీవద్ద ఆసీనుడయ్యాడు.

క్రమంగా రైలు స్పీడందుకుంది. మరో రెండు నిమిషాల్లో స్టేషన్ వదిలి చాలా దూరం వచ్చేసింది. అంతవరకూ ఊపిరి బిగపట్టినట్లుగా వుండిపోయిన చంద్రం రేలిగ్గా పళ్ళనించి, తన సీట్లో

ఎగుమామిడి అయోధ్యారెడ్డి

సర్దుకుని కూర్చున్నాడు. తర్వాత పెల్లగా తలపెత్తి పెట్టెలోని ప్రయాణీ కులను తేరిపార జూశాడు.

ఆ కంపార్టుమెంట్లో ప్రయాణీకులు నిండుగానే వున్నా క్రిక్కిరిసి మాత్రం లేదు.

చంద్రంకు దగ్గిరగా ఎదుటి సీట్లో కూర్చుని ఒక యువతి బాల పత్రిక తిరగేస్తోంది. ప్రక్కగా ఒక మూల మూసు పాతికలు దాటిన ముసలాయన దైవకీర్తనలు కాబోలు గొంతెత్తి పాడు తున్నాడు. కిటికీలోంచి వచ్చే గాలి హోరుకు అవి సరిగా విన్పించక ఏవో గొణుక్కుంటున్నట్లుగా వుంది. మరో మూలగా కూర్చున్న ముగ్గురు వ్యక్తుల నడుమ నిరుద్యోగ సమస్య తాలూకు చర్చ తీవ్రంగా గొంతుసాగుతోంది. వారిది ప్రక్కగా ఒక రైతు ప్రక్కనలోని ఆ సంవత్సరం అనావృష్టివల్ల పంటలు ఎలా నాశనమయ్యాయో విచారంగా వివ రించి చెబుతున్నాడు. ఇంకా అక్క డక్కడ కొందరు రాత్రి తాలూకు నిద్ర మబ్బులో జోగుతున్నారు.

ఎదుటి సీట్లోని యువతి మాటిమాటికి చంద్రం వైపు పరిశీలనగానూ చిన్నగా చిదునవ్వులు చిందిస్తూ అంతలోనే చేతి లోని పత్రికలోకి చూపులు మళ్ళిస్తోంది. ఆ యువతి కజ్జు బొట్టూ నవ నాగరి కంగా వుంది. ఆమె తన వైపు చూసి నవ్వినప్పుడల్లా చంద్రం తొట్రుపడు తున్నాడు.

అయువతిని రామకుంటూ ప్రక్కన కూర్చున్న ఇద్దరు కాలేజి విద్యార్థులు బాబాలు ఇదేం గ మనిం త కుం డా "షోలే" చిత్రంలో ధర్మేంద్ర నటన గురించి ఒకరూ, అమితాబ్‌బచన్ నటన గూర్చి మరొకరూ బిగ్గరగా మాట్లాడు కుంటూ మధ్య మధ్య ఆ యువతివైపు వాలచూపులు విసురుతున్నారు.

మొత్తంమీద ఆ పెట్టెలోని ప్రయా ణీకులందరూ ఏదో ఒక వ్యాపకంలో లీనమై కాలాన్ని దొర్లిస్తున్నారు.

చంద్రం అందర్నీ ఓమారు చూడ్డం నిరమించి తలతిప్పి కిటికీలోంచి బయ టకు దృష్టి సారించాడు. బయట ప్రకృతి చాలా ఆహ్లాదకరంగా వుంది. కళ్ళ రకరకాల వృక్షాలు అతివేగంగా వెనక్కి పరుగెడుతున్నాయి. అక్కడ డక్కడ పచ్చని పరిచేలు చిరునగవికి అందంగా తలలూపుతూ నాట్యం చేస్తున్నాయి. చేలలో పని చేయడానికి కూలీజనం అప్పుడే ఏవో జానపద గీతాలు ఆలా పన గావిస్తూ వస్తున్నారు.

బాల భాస్కరుని బంగారువన్నె లేత కిరణాలు పంట చేలమీద అందంగా ప్రతిబింబిస్తూ ప్రకృతి సౌందర్యానికి మరింత వన్నె చేకూరుస్తున్నాయి.

సుందరమైన ఆ ప్రకృతి సౌంద ర్యాన్ని తిలకించిన చంద్రం హృదయం కాస్త చేలిరైంది. అయినా ఏ మూల నుంతో అతని మనసు భారంగా నిశ్వ సించింది. అతని కొక్కసారిగా తన యిల్లు గుర్తుకువచ్చి కళ్ళు చెమ్మగిల్లాయి 'ఎంత పని చేసాడుతను' కేవలం తన స్వార్థం కొరకు తన వాళ్ళందర్నీ నట్టేట ముంచాడు' తను చేసిన పని

(మిగతా 4వ పేజీలో)

భారతీయ సంస్కృతి-విశ్వజనీనత

(దీపావళిపంచితతరువాయి)

భారతీయులకు సంతమ వేదమైనట్టి వ్యాసప్రణీత భారత పరమార్థమును పరిశీలించినచో భారతీయా త్మల పరమలక్ష్యము సూక్ష్మరూపమున ఒకే గీతమున గోచరించి విశ్వజనీన రీతికి ప్రతీకమైనది. "ఒరు లేయవి యొనరించిన, నరవర ఆశ్రితుడు తనమనంబునకగు దాపురులకు నవి చేయుటకొరకు పరాయణము పరమ ధర్మ పథముల నెల్లగా" "యతోధర్మ స్తతోజయః అన్నట్టి ధర్మప్రవృత్తి భారత పరిణామము. ఇది యావత్ప్ర పంచ సంబంధి. ఉత్తమ మానవత్వ నిరూపణకు భారత నాయకుడగు ధర్మ జుని పాత్ర చిత్రమున అభివ్యక్తమై భారత పరమార్థముగాదీపింపబడినది.

"ధర్మోరక్షతి రక్షితః" అన్న లక్ష్య ముతో ధర్మమును రక్షించి ధర్మముచేత కాను రక్షింపబడి మోక్షప్రాప్తిని అం దుకొనిన ధర్మజుడు యావత్ జనులకును శిరసావహుడు. భారతీయ తత్త్వమగు ఆధ్యాత్మిక ప్రవృత్తి కూడ ధర్మజుని నిష్కళంకోహణ యత్నమున జనతకు విశ్వాసపాత్రమై వెంబడించుట నాదార

సుచంద్ర

మగు నిరూపితము. భంగ్యంతరమున చెప్పవలెనన్నచో మానవుడు ధర్మము నెంత నమ్మకొని జీవించునో అది యంత విశ్వాసపాత్రమై అంత మన నాతని మనసీమల పరమ నేపం చుడు. ఇదే భారత సంస్కృతిలోని విశ్వజనీన.

రమణీయమైన రామాయణ కావ్య మున జీవరాసుల ప్రవృత్తి చక్కగా విశ్లేషింపబడినట్లు తోచును. నటుడైన రాముడు వానరుల తోడ్పాటున అసురు లను నిర్జించుటలోని పరమార్థమును వింగడించి చూచినచో సృష్టిలోని అల్ప మానుష తత్త్వము మానుషత్వపు నంతము గావించి అతిమానుషత్వమును (దివ్య త్వము) సాధించుట నచోఽహృదయముగ గోచరించును. లోకములోని సగటు మనిషుని అల్పమానిసగ భావించినచో ఉదాత్త చరిత్రుడు తత్త్వము మనుష్యు డగును. ఇరువురి సంయోగమే దివ్యుల పాలకమ నకు దర్శనము. గీతాసారమైన "మహాజనుల నడవడి మామూలు జనులకు స్మరణీయ"మన్న వేదమును రామాయణకావ్యమున కన వయుస్సీలనమై దర్శనీయమైనది.

ఇట్లే భారతీయుల మహత్తర కావ్య మునకు అన్వయిం విశ్వజనీన సారత ఏమిటను వ్యాప్తముచేసినట్టివి. భవ మాత ఉత్తరరామ చరిత్రమున సీతా రాముల దాంపత్య విమాతని మనోభి రామముగ చిత్రించి సృష్టిలోని స్త్రీ పురుషుల పవిత్రోన్నీలనము ధర్మమార్గ గామి అని నిరూపించినారు. దాంపత్య జీవితము భారతీయుల కున్నంత పటి ష్టతా ప్రతిపాదకముగ తక్కిన దేశ ములలో నిలిచియుండలి కతమున ఉత్తరరామ చరిత కావ్యసందేశము భారతేతర దేశములకు ఉన్నత గార్హస్థ్య జీవిత విధానమైనది. అదర్శ పత్నీనుడగు శ్రీరాముడు ప్రజా సంక్షే మముకొరకు అర్ధాంగి విమోగముకైనను ఈయ కొనుట "నా విష్ణు పృథ్వీపతిః" అన్నట్టి ఆనాటి ప్రాయః వ్యాప్తమైన

(మిగతా 4వ పేజీలో)

ఆంధ్ర భూమి

1-11-76 తేదీనుండి ప్రకటనరేట్లలో మార్పు

కాలమ్ (249 సె. మీ వరకు)	సెంటీ మీటరు	రు. 6/-
కంట్రాక్టు (250 సె. మీ 13 నెలలు)	"	రు. 4/-
ప్రాస్పెక్టస్ కంపెనీ మీటింగ్స్, వర్డ్స్ నోటీసు, టెండర్ నోటీసులకు	"	రు. 8/-
కైత్మన్ స్పేస్	"	రు. 7/-
కాలమ్ పానల్		రు. 40/-
కంట్రాక్టు (26 పానల్స్×12 నెలలు) పానల్		రు. 80/-

మొదటి పేజీ (కనీస సైజు 15 సె.×2) 50% అదనం సెమీసోలస్
ఇతర గ్యారంటీ పొజిషన్‌కు 25% అదనం
మొదటి పేజీ సోలస్ (కనీస సైజు 20×3) 100% అదనం
ఐ. ఇ. ఎస్. ఎస్-సర్‌చార్జి 20%

గంగప్ప కేబుల్స్ లిమిటెడ్

హైదరాబాద్

బిగువ తెల్పిన చిరునామాలో

మా షోరూమ్-కమ్-రిటేల్ కౌంటర్‌ను

ప్రారంభిస్తున్నామని తెల్పుటకు సంతోషిస్తున్నాము

5-1-339, కె. జి. మార్కెట్,
కోఠి, హైదరాబాద్-500001. టెలిఫోన్ నెం. 46701

మీకు కావలసిన దిగువతెల్పిన వస్తువులకు సైనపేర్కొన్న చిరునామాలో సంప్రదింపండి

(1) సూపర్ ఎనామిల్డ్ కాపర్ వైండింగ్ వైర్స్ (పాలీస్టర్/పాలీఎస్టర్/ప్రియన్‌ప్రూఫ్)
(2) ప్రత్యేక వైర్లు సోల్డరబుల్/వెల్డ్ బాండింగ్ మొదలగునవి
(3) అల్యూమినం వైండింగ్ వైర్లు (సూపర్ ఎనామిల్డ్/పేపర్ కవర్డ్)
(4) పేపర్ కవర్డ్ వైండింగ్ వైర్లు (కాపర్ అండ్ అల్యూమినం)

అమృతాంజన్

చలుబులకు తలనొప్పులకు బెణుకులకు ఇంటింటా ఉండవలసిన దివ్యఔషధము



కాటు

(8వ పేజీ తరువాయి)

అవిశ్రాంత పైలెటన తెలియ పరచు స్తూ చంద్రం మనస్సు గతస్మృతుల్లోకి పయనించింది. అలాగే సీటులో జారిగిల బడి గతంలోకి వెళ్ళిపోయాడు.

* * *

చంద్రం తల్లిదండ్రులు లేని అనాథుడు. చిన్నప్పటి నుంచి అతనిఅన్నా వదినలే తల్లి దండ్రులుగా పెంచి పెద్ద చేశారు. చంద్రం చిన్నప్పటినుంచీ బాలా చురుకైనవాడు. ప్రతిక్లాసూమంచి మార్కులతో ప్యాసవుతూ చదువుకు టి.వి. కాదా పట్టణాలలో ఉత్తీర్ణుడయ్యాడు. చంద్రం చదువు వెనకాల అన్నగారి త్యాగం చాలా వుంది. శేఖరం చేస్తున్నది బడిపంతులు ఉద్యోగమైనా, అతనికి అరడజను మంది సంతానం ఎందుకు పుట్టిన పిల్లలు అన్నా, ఎలాగో కష్టపడి చంద్రరను కూడా తన స్వంత కొడుకులాగే భావించి బి. ఏ. వరకు చదివించాడు.

ఆరోజు!

బి. ఏ. పరీక్ష పరిశాలు ప్రకటించబడ్డాయి. చంద్రం పట్టణాలలో ప్యాసయ్యాడు. తిప్పియం ఇండ్లో ఆందరినీ ఆనంద సాగరంలో ముంచెత్తింది. అన్నయ్యా వదినల ఆనందమైతే ఇక చెప్పనలవి కాదు.

ఆనాటిరాత్రి భోజనాల సమయంలో తనకు తెలిసిన ఒకఆఫీసులో గుమాస్తా ఉద్యోగం ఖాళీగావుందనీ దానికి తాను ప్రయత్నిస్తానని రేపే వెళ్ళి అప్లికేషన్ పెట్టరోమనీ పెద్దగాచెప్పాడు శేఖరం.

అమాటలో ఉలిక్కిపడ్డాడు చంద్రం. తాను కన్న కలలన్నీ భవిష్యత్తు మీద తాను పెంచుకున్న ఆశలన్నీ మటాంచ లవుతున్నందుకు అతనిహృదయం అమితంగా మోషించింది. అతనికి పైచదువులు చదవాలని అంతర్గతంగా కోరిక బలీయంగా వుంది. తమ కుటుంబ పరిస్థితి అందుకనుకూలమైంది కాకపోయినా తనలో అంతర్లీనమై యున్న ఆ కోరికను మనసులోంచి నెట్టివేయలేక పోయాడు చంద్రం.

"గుమాస్తా ఉద్యోగం!" ఆ మాట అతని చెవిలో గింగురుమంటోంది. ఇక అతనికి భోజనం సహించలేదు.

"మాట్లాడరేంరా! రేపు వెళ్ళి అప్లికేషన్ పెట్టుకుంటావా?" తమ్ముని మౌనం చూసి రెట్టించాడు శేఖరం.

"కిమంచన్నయ్యా నేనా ఉద్యోగం చేయలేను. నాకు ఎమ్. ఏ. చదవాలని వుంది" ఆతరష్టంమీద కంఠంపెకల్కు కొని అన్నాడు చంద్రం.

ఆ మాటకు శేఖరం తమ్ముని వైపు చూసి ఉదాసీనంగా నవ్వాడు. అతనికి తెలుసు చదివిస్తే చంద్రం యింకా అభివృద్ధిలోకి ఎస్తాడని "ఎలారా! నీకు తెలియంది కాదుగా మన కుటుంబ ఎర్థితి ఎలాంటిదో!!" తమ్ముని జాలిగా చూస్తూ అన్నాడు.

"ఎంత కష్టమైనా సరే! నేను చదువుకుంటానన్నయ్యా!" చంద్రం మాటల్లో దృఢమైన పట్టుదల ఆగుపించింది.

శేఖరం భోజనం ముగించి లేచాడు. చేతులు కడుక్కొని తడిచేతుల్ని టుండు మీది తుండుగుడ్డతో తుడుచుకుంటూ అన్నాడు. "చూడు చంద్రం! చదువు కోవాలనే నీ అభిలాష ప్రశంసించ తగ్గదే! నువ్వు చదువుకొని పైకి వస్తే చూసి ఆనందించాలని మాకూ వుంది. కాని నిన్ను ఎం. ఏ. చదివించేంత తాహతు నాకు లేదు. ఉన్న ఒక్క ఎకరం భూమి చెల్లెలు పరోజ పెళ్ళి కోసం నీయిష్టం ఊరనే అమ్మేశాను. డబ్బు మొత్తం ఐదువేలు రేపు సత్యనారాయణగారోజు వెళ్ళివారి కందజేయాలి. ఇటువంటి పరిస్థితిలో నువ్వు చదువు కోవడం దావ్యంగానని అభిప్రాయం. బాగా ఆలోచించు. ఆపైన నీయిష్టం!" అలా అని బయటకు వెళ్ళిపోయాడు శేఖరం.

అన్నగారి మాటల వెనకాల వున్న స్థిరత్వాన్ని గ్రహించిన చంద్రం హతాశుడైపోయాడు. ఇక రాత్రంతా నిద్ర పట్టలేదు. భవిష్యత్తుపై అతడు కన్న కలగోరంగుల స్వప్నాలన్నీ అడిపోనే కరిగిపోవడం సహించలేక పోతున్నాడు. పై చదువులు చదవాలనే కోరికను ఎంతగా అణచిపెడదామన్నా అతనికి సాధ్యం కావటంలేదు. నిస్సహాయంగా పక్కమీద అటూయిటూ దొర్లాడు.

"పరోజ పెళ్ళికని పొలం అమ్మి తెచ్చిన ఐదువేలు తీసుకొని పారిపోతే!! కానెక్కడైనా హోయిగా చదువుకో వచ్చు." చటుక్కున చంద్రం మదిలో ఈ యోచన పొడిచింది. మరుక్షణం అతని ఆలోచన అంతరంగంలో హర్షణ రేపింది.

'కాని ఐదువేలు తీసుకొని పారిపోతే ఇంకేమైనా వుందా? అన్నయ్యా వదినలు దిగులుతో కృంగిపోతారు. పరోజ తన పెళ్ళి ఆగిపోయినందుకు ఏడైనా అఘాయిత్యానికి సిద్ధపడవచ్చు' తరిగి అతనిలో యేదోతెలియని సిగ్గుస్థితి ఆవహించింది. అతని మేధస్సులోకి వెనువెంటనే మరోయోచన వచ్చింది. "కానీ డబ్బుతో యూనివర్సిటీ ఫీజు చెల్లించి బట్టలువగైరాలు కుట్టించుకుంటే చాలు! ఆతర్వాత ప్రభుత్వం తనకు తప్పకుండా స్కాలర్‌షిప్ నిస్తుంది. మహా అయితే తన చదువు రెండేళ్ళు ఆంతేగా! ఎం.ఏ పూర్తిచేస్తే తన కెల్లాగూ ఉద్యోగం దొరుకుతుంది. ఈ లోగా అన్నయ్యను దిగులుపడవద్దని ఉత్తరం రాస్తే సరిపోతుంది.'

చంద్రాన్ని ఏదో మొండి పట్టుదల వెన్నుతట్టింది. చివరకు తన కవివ్యత్తునుగూర్చినవ్యామోహంలో ఇంట్లోంచి ఏబ్బు తస్కరించడానికే నిశ్చయించుకున్నాడు.

ఆరోజు పొలం అమ్మిన డబ్బు అన్నయ్య తెచ్చి వదినచేతి కిచ్చాడు జాగ్రత్త చేయమని. ఆమె దాన్ని యెక్కడదాచిందో తనకి తెల్సు. దేవుని గదిలో వేంకటేశ్వరుని విగ్రహంబాటున చిన్న చెక్కపెట్టెలో వుందా డబ్బు.

కర్తవ్యం కుంతత్తుగా కార్యదీక్షితో లేదాడు చంద్రం. చప్పుడు కాకుండా గదిలో ప్రవేశించి డబ్బు తీసుకున్నాడు చంద్రం బయటకు వస్తూ ఒక్కసారి అన్నా వదినలవైపు చూశాడు.

నిత్యజీవిత పోరాటంలో అలసిపోయి గాఢనిద్రావస్థలోనైన ఆ దంపతుల వదనాలు నిర్మలంగా వున్నాయి. బాధ జీవితపు బంగారు కలల్లో తొంగిచూస్తోంది రాబోలు పరోజ. ఆ చదువు స్మృతుల కాలూకు చిక్కుపెట్టు పెనవుల మీద మెరుస్తోంది. ఇవేవీ చంద్రం పట్టుబలను లరిపట్టలేకపోయాయి.

ఐదువేల ఝాహాళులతోనూ, తన బట్టలు, పుస్తకాలు, సర్టిఫికెట్లు గల సూట్‌కేసూ రాత్రికి రాత్రే బయలుదేరి రెండుమైళ్ళదూరం నడిచి స్టేషన్ చేరుకున్నాడు చంద్రం. తెల్లవారేంతవరకూ తనను ఎవ్వరూచూడకుండా జాగ్రత్తగా స్టేషన్‌లో గడిపి ఉదయం ఏడుగంటల ట్రెయిన్ యెక్కాడతను.

* * *

గతమంతా ఒక్కసారి చంద్రం కళ్ళముందు గిర్రున తిరిగి ఒక్క క్షణం అతన్ని వివశుణ్ణి చేసింది. అతనిహృదయము మూగగా మూర్ఛిల్లింది! చుక్... చుక్ మంటూ రైలుబండి చేస్తున్న లయబద్ధమైన చప్పుడు అతన్ని జోకొట్టినట్టు అన్పించి క్రమంగా నిద్రాదేవత వాడిలో వారిగిపోయారు చంద్రం.

* * *

అలా ఎంతసేపు పడుకున్నాడో అతనికే తెలియదు. అకస్మాత్తుగా భుజం మీద చేయివేసి ఎవరో కుదిపినట్లయి చటుక్కున కళ్ళు తెరిచాడు.

"టికెట్ ప్లీజ్!"

గంభీరంగా, అధికారస్వరంతో అరుగుతూ నిలబడియున్న టికెట్ కలెక్టర్ ఎదురుగా కన్పించాడు చంద్రానికి.

పూర్తిగా మేలుకున్న చంద్రం ఆత్రంగా టికెట్ కోసం జేబులో చేయి దూర్చాడు. అంతే!

ఒక్కసారిగా అదిరిపడ్డాడు. అతని నరనరాలు కృంగి పోయాయి. ప్రవంచమ అకస్మాత్తుగా తల్లకిందులై తానెక్కిన రైలు అగాతంలోకి పడిపోతున్నట్లుగా భీతియ్యారు. కాస్సేపటివరకదనికి కత్తిరింపబడిన తన జేబు మినహా ఏమీ అగుపించలేదు. నీటు క్రింద కంగారుగా తొంగిచూసాడు. అదీలేదు.

చంద్రం ముఖంలో రక్తం ఒక్కసారిగా యింకి తెల్లగా పాలిపోయింది.

"సార్! నాజేబు...నెనరో కత్తిరించారు. నా డబ్బు...నా పెట్టె...అన్నీ పోయాయిసార్!!" కంపిస్తున్న గొంతుతో అరిచాడు.

ఒక్కసారిగా కంపార్టుమెంట్లో కలకలం చెలరేగింది. కంగారుగా ఎవరి సామానులు వాళ్ళు జాగ్రత్తగావున్నాయో లేదో చూసుకుంటున్నారు. అంతా గందరగోళం.

టి. సి. విసుగ్గా నుదురు చిట్లించాడు. "మిస్టర్! వెర్రివ్యాపాలు మానుముందు టికెట్ చూపించు. టికెట్ లేకుండా ప్రయాణం చేసింది బాలక ఇదో నాటకమా."

కటువుగా అన్న టి. సి. మాటలకు దీనంగా తలెత్తి పైట్టెలోకి చూసాడు చంద్రం. కంపార్టుమెంటు మొత్తం మీద తానొంటరితనం చూసిన ఒక్క క్షణం కన్పించలేదతనికి. అంతా కొత్తవారు. ఎవర్నీ అడిగటానికి వీలు లేకపోయింది. ఏమిచేద్దామన్నా శక్తి లేకుండాపోయింది చంద్రంలో.

"సార్! నా మాట నమ్మండిసార్! నేను టికెట్టు కొన్నాను. నా వద్ద ఇంకా ఐదువేల రూపాయలు కూడా వుండేవి సార్!... నా డబ్బు నా పెట్టె అన్నీ పోయాయ్. జేబు నెనరో కత్తిరించారు. కావాలంటే ఇదిగో చూడండిసార్!!" ఈ మాట అతకక్షణంగా అంటూ ఏడ్చేశాడు చంద్రం.

చంద్రం మాటలకు టి.సి. హేళనగా నవ్వాడు. "నీ వెధవ ముఖానికి రోజు ఐదువేల రూపాయలు కూడానా? నీ లాంటి దొంగ ముఖాలను పూరికే వదలగూడదు. నడు స్టేషన్‌కి" హూంకరిస్తూ వెడపైన చెయ్యివేసి ముందుకు త్రోశాడు.

అంతలోనే రైలు యేదో స్టేషన్‌లో ఆగింది. పెట్టెలోని ప్రయాణీకుల్లో కొంతమంది గడిబిడగా దిగిపోయారు. ఎవ్వరూ చంద్రం విషయంలో ఇదేమని ముందుకు రాలేదు.

"ఈ! యింకా చూస్తావేం? నడవరా పూల్!!" చంద్రం చెబుతున్న మాటలేవీ విన్పించుకోకుండా టి. సి. అతన్ని బయటకు లాక్కుపోయాడు.

"ఛీ...ఛీ! ఇటువంటి చీడపురుగు లున్నంతకాలం మన రైల్వే డిపార్టుమెంటు బాగుపడదు. ఏకీలుకాకీలు విరిచి పారెయ్యాలి దొంగ వెధవలను" ఒక పెద్దమనిషి గాంధ్రించి కిటికీగుండా ఉమ్మేస్తూ కోపంగా అన్నాడు.

"అంతా కలికాలం! ఈరోజుల్లో ఎవర్ని నమ్మాలో-ఎవర్ని నమ్మకూడదో తెలియడంలేదు." ఊడిపోతున్న జుట్టు ముడివేసుకుంటూ అన్నాడొక వేదాంతి.

"వాడి ముఖం చూసి నేను ముందే ఊహించాను. ఈ రంగంలో అందే వేసిన చెయ్యి అని. దట్ ఈజ్ క్లియర్!!" మాట్లాడినకొనసాగుతూ ముఖంలో చూపిస్తూ అసహ్యించుకున్నాడో సూట్‌వాలా.

రకరకాల వ్యాఖ్యానాలు వింటూ దైన్యానికి మారు పేరులా టి.సి. వెంట దిగాడు చంద్రం. స్టేషన్‌లో వున్న పోలీసులను పిల్చి గంధర్వాన్ని అప్పగించి వారిలో ఏదో చెప్పి టి. సి. వెళ్ళిపోయాడు.

చంద్రం నిర్జీవంగా శూన్యంలోకి చూస్తున్నాడు. తనను మోరంగా కాటేసిన పిడిని తలుచుకున్నాడు.

అతని జీవితకాల తెరలమీద వరుసగా అన్నయ్యా! వదిన పరోజా కాపాడ్యం రింపసాగాడు.

"ఇంకా నిలబడతావేంరా గాడిద కొడకా! పద!!" అన్న పోలీసు పుర్ర నరోపాటు పిప్పుల్ బలంగా పడిన లాఠీ దెబ్బల కులిక్కిపడుతూ ముందుకు అడుగువేశాడు చంద్రం.

భారతీయ సంస్కృతి-విశ్వజనీనత

(8వ పేజీ తరువాయి)

ప్రతిష్ఠాపనిక విలువల దృష్టాంతము కావచ్చును.

సంస్కృత కవితా సార్వభౌముడైన కాళిదాసు తన రఘువంశ, కుమార సంభవ కావ్యములందు ప్రత్యక్షరము నను భారతీయ సంస్కృతిని మీదుకట్టిన మహామహుల ప్రత్యక్షము గాంచినాడు. ఇట్లే బాణుని కాదంబరి కావ్యములోను, కవిపండితుడు, పుండరీకుడు అత్యాది మహామహుల పాత్ర నిర్మాణము మన నిడిపిలలకు మనుగడలకు ప్రతిబింబ ప్రాయమైన పరమ ప్రమాణమూర్తుల చిత్రించవలసినదే మహా కవుల లక్ష్యము లకు, నిదర్శనము కనుకనే తత్త్వవేత్త యగు రాధాకృష్ణ పండితులు పరిపూర్ణుల నందుకున్న మానవోత్తములు తక్కిన వారికి మార్గదర్శకులు కాగలరనినుడిపినారు. మన కావ్యవాఙ్మయములోని శ్రీరామ, ధర్మజ, దుష్యంతాది, మహోదాత్త మనీషులు సర్వదేశ సౌభాగ్యములకు సన్నిధులు.

సంస్కృతికి మూలకందమయినట్టిది మతము. భారతీయ హిందూమతముకూడ పంకుచితమైనట్టి కేవల మత వ్యాపక మైనట్టి సిద్ధాంతముల నెన్నడును తెలుప లేదు. మన మతములోని విశ్వజనీనతా వ్యక్తులను ప్రొఫెసర్ ఆర్నాల్డ్‌వంటి పాశ్చాత్య విశిష్టులు పలుమార్లు ఇట్లు శ్లాఘించి రి "స్థిర మానవత్వ తత్త్వములు భారతీయ మతసంబంధ భావనమునకు వైశిష్ట్యమును అవశ్యకమని భావించు నేటి దినములలో సర్వదా అనుసరణీయము, సంయుక్తమగా మనుగడ సాగింప నిచ్ఛగించు మానవునికి మోక్షమార్గము హిందూమత సంస్కృతియే".

యావత్ప్రపంచ చరిత్రను తిరుగవైచి చూచినను తక్కినమతములు వ్యాపించి నంతగా మన మతము మన పొలిమేరలు దాటి ప్రాకలేదు. మత రాద్ధాంతములు పరమత ద్వేషము మచ్చునకైన కానుపించని మనమత సౌమనస్యము యిందులకు కారణము పైపెచ్చు మన మతము విపర జాతి మతములతో పొత్తులకలిసి విశ్వకల్యాణమునకు ఉపకరించినట్లు చరిత్ర విదితము గావించును. గ్రీకు చరిత్రకారులుకూడ హిందువుల సహన భావనగూర్చి సత్యనిష్ఠను గూర్చి నరసముగ వాక్రుచ్చినారు. ప్రాచీన కాలమున భారతీయులు సర్వసౌభ్రాతృత్వ మందు రతిగాంచుండి. న్యాయసంబంధమైన కలహాలు కతీతముగ తమ సత్యనిష్ఠను ప్రకటించుచుండిరి ఆ నాటి భారతీయులు తమ యింట్లకు తాళములు వైచుపద్ధతినికూడ తెలియదని నిస్సాశంకులైన గ్రీకు చరిత్రకారుల వ్రాతలనుబట్టి, మన మెరిగిన దానికన్న మిన్న సత్యసత్య వచనములైన నన్నయభట్ట తన భారత గ్రంథమున నాటి సామాజిక జీవనమును తెలుపుచు ఘంట మూతములు, సూర్యచంద్రులు, రాత్రింబవళ్ళు, నడుని చర్యలకు సాక్షీభూతములుగ నుండగ అతడాత్మ వంచన గావించుకొనలేదని చెప్పుట, మనవారి సమదర్శనమునకు తార్కాణము, కావుననే భారతీయ చక్రవర్తి యెప్పుడును విదేశ దండయాత్రలు సాగించినట్లు, యితర మత ధ్వంసము కావించినట్లు గోచరించదు. ఈ విధముగ మనకావ్య వాఙ్మయ మతములు సంస్కృతి పీఠముల స్థాపించి అందుండి ఉద్భవించిన మన సౌరభములనువిశ్వజనీనముగగుదాంచజేసినవి. దేవుని పుట్టినిల్లు, ధర్మమనట్టిల్లునైన భారతదేశ వాఙ్మయము సంగరంగటను విశ్వజనీన సంస్కృతి విశేషములు వెల్లివిరియుచునే యుండును. మానవుని బహిరంతర మార్పులను వికసింపచేయు అది భౌతిక జీవితార్థమును వెలిగించునట్టి విజ్ఞాన నిధులు భారతదేశమున నాడే స్థానింపబడి సర్వ ప్రపంచ మార్గదర్శక మయ్యెను. ఋషివాటికల గురుకులములో, తక్షశిల, నలంద, విక్రమశీల మున్నగు విశ్వవిద్యాలయములలో లౌకిక పారలౌకిక కళాశాస్త్రములన్నియు మహోన్నతులచే ప్రవచింపబడి విజ్ఞాన మహోదధిమన నాడీ భారత దేశము సుదూరగామియై పశ్చిమప్రపంచమును తన సహృదయ సందేశము నందించెను. 'వివిధ దేశాగతులైన విద్యార్థులు మన దేశమునందలి సుస్థిర విద్యాపీఠములను తక్షుర్వేదములు, షడంగములు, షడ్దర్శనములు, చతుష్షష్టి కళలు, యుద్ధతంత్రములు యిత్యాది విద్యల నభ్యసించి భారతీయ విశ్వజనీన సంస్కృతిని పరమ పావనములు నుంచెడివారని చారిత్రక ప్రతీత.

ఆలోకుని బౌద్ధమత ప్రచారమువలన భారతీయ సంస్కృతికూడ బర్మ, సిలోన్ థాయిలాండ్, కంబోడియ, జావా మలేషియా, జపాన్ మున్నగు దేశములకు వ్యాపించి శివాలయ బౌద్ధ స్థాన రూపములతో అయాదేశ ప్రజల నడవడు లలో నేటికిని భారతీయ సంస్కృతి నిలచి యున్నది. ప్రాచీన కాలమున పట్టాభిషేక కారణ్య భారతీయులెవ్వరును విదేశ యాత్రలు జరిపినట్లు దృష్టాంతములు గోచరింపవు. ఇదియే యావత్ ప్రపంచమున మన సంస్కృతి వ్యాపకత్వ వైశిష్ట్యతకుచక్కనినిదర్శనము.

రెసిగ్రేనెట్ అను విదేశీయుడు తన "పాశ్చాత్య నాగరికత" అను గ్రంథమున "భారత దేశము యావత్ ప్రపంచమత, కళావాఙ్మయములపై తన అధ్యాత్మిక సంస్కృతి చిహ్నములను గాఢముగ ముద్రించిన"దని నుడివినాడు విదేశములలోకూడ సంస్కృత విద్యాపీఠములుండుట, విదేశ ప్రజలకు భారతీయ నామము ఎందుట, ఇంతే సీరియావంటి విదేశములలో భారతైతిహ్యములు మిక్కిలి వ్యాప్తిలో నుండుట విదేశములలోని భారతీయ సంస్కృతి ప్రభావమునకు ఉపబలకము ఇంకను సుశాంత్రీపమునందలి నృత్యకళ పిలిప్పైన్స్ నందలి లేఖన విద్య, కంబోడియాలోని శబ్ద న్యాయశాస్త్రపు పోకడలు, అవ్వటి ఆలయ శిల్పకళా విన్యాసములు భారతీయుల మనోవాసనాంశ జనితములే. మనజాతిని నిర్మాతయగు నెహ్రూజి ఒక పాశ్చాత్యుని అభిప్రాయముగ మన సంస్కృతి శక్తియునుగూర్చి విశదపరచుచు "ఏజైకకుటుంబ నిర్మాణ స్థాపనకు భారతీయులకున్నంతఅర్హతాధికారములు వేరు వారికిలేవు భిన్నంతరముగ విశ్వమానవ సహజ కల్యాణమునకు భారత సంస్కృతి అంకితమయినట్టిది. అన్న భావన ద్వారతమ గుణము. ఒకేమాటలో చెప్పవ చెనన్న ఉన్నత మానవత్వమే భారత తత్త్వమనిభావింపనగును" అని వక్కాణించినారు.

నాటినుండి నేటివరకు మనదేశము నపేక్షించి వచ్చిన విజాతీయులలో సంస్కృతిని కైవసముచేసుకొన్నవారు కొందరును, బౌతికైశ్వర్య సంపదల దోచుకొన్నవారు కొందరు. మరి కొందరు గ్రీకులు, అరబ్బులు, పారశీకులు, మహ్మదీయులు, ఆంగ్లేయులు మొదలగు విదేశీయులు మన సంస్కృతి సంపన్నతలను సమబుద్ధితో సాధించుకొనిరి. మరి కొందరు ప్రబుద్ధులు మన విద్యలను తమవిగా ప్రచార మొనర్చుకొనిరి. అరవిన్ అంకెలు, దశాంశ వర్గతి, రసవాద విద్య, సమ్మోహినీ వైద్యము (హిప్నాటిజమ్) ఇత్యాది మన విద్యలను తమవిగా భావించిన విజాతీయుల సమదర్శన సహనములు మెచ్చుకొన దగినట్టివి. విల్‌డ్యురాంట్ వంటి పాశ్చాత్య ప్రాజ్ఞులే ఈ విషయము నంగీకరించిరి.

ఆదునాతన యుగమునకూడ వివేకానందుడు, టాగూర్, గాంధీ మహాత్ముడు అరవిందుడు మున్నగు మహామహుల వలన విదేశములలో మన సంస్కృతి విశిష్టత వెల్లడియై విశ్వజనీన భావనకు ప్రాధాన్య మయినది. అమెరికా దేశము నందలి భారత సంస్కృతి వారసత్వమునుగూర్చి, బిక్షువమన్‌లాల్ వంటి మనస్వులు పరిశోధనలు సల్పుట, ఎమర్‌సన్, థిరోమన్‌వంటి కవుల భారతీయ వేదాంత వివేచనము మన సంస్కృతి సౌరభమే.

"రత్నములు ప్రక్కన రాళ్ళుండు నట్లు మన సంస్కృతికి మన కారణము నసే అవ్యవస్థపుడు కాలగతిలో కితి కూడ కన్పించుట నేటిరీతి. భారతీయుల కీరుల హృదయదేశద్రోహములు, మన పాశ్చాత్య మానస పుత్రుల భావదాస్యములు మన సంస్కృతి ప్రవాహమును ఎడనెడఅరికట్టుచున్నవి. భూతభవిష్యత్ కాల సంఘర్షణలో వర్తమానము నలుగుచున్నను మన సంస్కృతీయుకి ఉన్నత సన్మార్గములు పండించుచునే యుండును. మహర్షుల దర్శనోపదేశములు గత కాలపు సంపదలియ్యును అని అక్షర ప్రాయములై యావత్ జనులకు భక్తి ముక్తులనిచ్చు ననుటలో సందియము లేదు. అత్యున్నత స్థితిలో వైజ్ఞానిక శాస్త్రాభివృద్ధి జరుగుచున్న ఈ దినములలో ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రదర్శనయేలా యన్న, కుళ్ళంకలు వేయు కుజనుల మనోవికసమనినేయిది అని ప్రత్యుత్తర మీయవలెను. తత్త్వవేత్తయగు రాధాకృష్ణన్ పండితుడు అను విశ్వజనము ఎన్నిరీతుల జరిగినవో మానవ మస్తిష్కమ్ విశ్లేషణము అన్నిరీతుల జరిగిన కతమున శాస్త్ర విజ్ఞానము జీవరక్షణకే వినియుక్త మగుచున్నదని ఆవేదన పొందిరి. కాని నేటి శాస్త్ర విజ్ఞానము విశ్వమానవ కల్యాణ కామన లక్ష్యముగ సాగినపుడే భారతీయ సంస్కృతి సార్థకమగును. అంత వరకును పరమాణువున పరమాత్మను చర్చించిన భారతీయ సంస్కృతి విశ్వజనీనమై నాన్నట్లు కావలసినదే.

"భారతమస్తా ఎలిపోతుంతు."

దశావతారాలు

(8వ పేజీ తరువాయి)

సుశాంత పలకలేదు.

మెల్లిగా లేవనెత్తి రెండు చీరుల్లో పట్టుకుని, తన రూంలో తన మంచం మీద పడుకోపెట్టి దుప్పటి నడిసి ముఖం అద్దసాగాడు.

ఇంత పచ్చి "ఏమిటి మామయ్యా!" అంది భయంగా.

నిజం చెప్పలేక "పిచ్చెనమ్మా నడక నుగా పడిపోయింది రామన్నపేటంచి మెడికల్ చెస్ట్ తెమ్మని కంపౌండర్‌తో చెప్పుమను. నాడి చూడూలుగా ఉంది. మనిషి ఎండుకలా అయింది? కంపౌండర్ రాగానే వరసగా వాలుగింజక్షర్లు చేసేను.

"ఇదా ఈమెడని చూస్తూండు పిల్లిం టికి పోన్ చేస్తాను" అంటూ హాల్లోకి వచ్చేసు. నెంబర్ చూసి డయల్ చేసేడు.

అవతల మామ్మగారు పరశమ్మ ఫోన్ రిసీవ్ చేసింది.

వివరంగాచెప్పి తొందరగా రమ్మని ఫోన్ పెట్టేసేడు. ఏదో అనుమానం కలిగి నిస్సంకోచంగా సుశాంత హేండ్ బ్యాగ్ తెరిచాడు. అందులో అందమయిన యువకుని ఫోటో దానివెనకాల "ప్రేమతో రామ్" అని రాసిఉంది.

ఇది వెనకాల నిలబడి మామయ్య, ఈయన అంటూ అగిపోయింది.

ఈలోగా టాక్సీ ఆగడం పరశమ్మ గారు రావడం జరిగాయి.

"నమస్కారం! అన్నారు శ్రీధర్. "అసలేమయింది బాబూ! ఏది మా సుశా?" అందామె ఆందోళనగా.

ఆగిరోఉంది. రామకృష్ణ మా ఇంట్లో అనగానే అలా జరిగింది! అను చూసంలోంచి ఆమెడ బేగ్ చూడగానే రామకృష్ణ ఫోటో దొరికింది—" అన్నాడు శ్రీధర్.

"ఏమిటి వీరు ఈ బంగారుతల్లికి మొగుడా? నా సుశాతకి అన్యాయంచేసి అవమానపరచి వదిలేసినుకున్న కృష్ణపర మాత్ముడా నాయనా!—

"ముందు నా తల్లిని చూపించుఅంది ఆత్రంగా.

రండి! అంటూ రూమ్‌లోకి తీసి కెళ్ళేసు. మగతగా నిద్రపోతోంది.

"చూడనుమమదాకా రానీకండిబాబూ ఎదోసాతుతో మెలకువరాగానే వంపించు అంతగా అవసరముంటే శుభని వంపించు నేనేవస్తాను" అంటూ అదే టాక్సీలో ఆమె వెళ్ళిపోయింది. సుశాత ప్రక్కనే నిస్సంకోచంగా కూర్చున్నారు శ్రీధర్. తనగదిలో తనమంచం మీద తన అవసరంతీర్చిన మామ్మ నజీవంగా, క్షేమంగా ఉండాలని కోర్కె అంతరాంతరాల్లో!.

మగతగా చూస్తూ కళ్ళు తెరిచింది సుశాత. చుట్టూరా కలయచూసింది.

"ఏలా ఉంది"—శ్రీధర్ అడిగేడు.

నీరసంగానవ్వి "సారీపర్‌ఫెక్ట్‌లీ"—అంది.

"మీరు డాక్టర్ కదా! అంతగా కలిసిపోయి పడిపోతే ఎలా! నమయానికి నేను లేకపోతే—

కళ్ళు మూసుకుంది జవాబీయలేదు.

శుభ హార్లిక్స్ తీసుకొచ్చింది! నెమ్మదిగా ఆమెని లేవనెత్తి అందించేసు శ్రీధర్. మౌనంగా తాగేసి గ్లాసందించింది.

"సారీ! శుభా! రామకృష్ణ మీ భర్త అని నాకు తెలియదు"—

"ఎందుకవన్నీ కేకరెట్ గదకూ యించేడు శ్రీధర్.

"సంవత్సరాల నుంచి నేను పడే మూగవేదన ఇలానయిన శుభని విన నీయండి. నన్నాపకండి డాక్టర్ చెప్పుకుంటే నాకు రిలీఫ్‌గా ఉంటుంది," అర్థించింది కన్నీటితో "తనకా ఇంజనీయనని మాదూరపు బంధువునే వరసతో మా ఇంట్లో ప్రవేశించి నన్ను పెళ్ళి చేసుకుంటానని వెంటపడేవాడు. నా స్నేహితురాలు దేవకలా కాపాడి నా హక్కులు దాటనీయలేదు. పచుదరాసే ఆపిదతో ఈనాటికీ కనిపిస్తూఉంటాడు. నాకు జరిగిన అన్యాయానికి రివెంజ్ తీసుకొనే తరుణం ఈ నాటికి దొరికింది, రామకృష్ణ నెలాగయిన పట్టుకుని శుభకి నిశ్చయప్పగించాలి అనాదే నాకు మనశ్శాంతి" అంది కన్నీటితో.

నిరుత్తరపడలు విన్నాడు శ్రీధర్.

తొణకకుండా విన్నది శుభ.

"నీ తప్పేమీలేదు ఉరకలు వేసే వయసులో సుశాతనీకాలు తెలుసుకోకుండా మనసిచ్చేశావ్! మనపెటువంటివాడో తెలిసేక దూరంగాఉంచేవ్. ఎంతటిఉన్నతురాలివి కాకపోతే నిశ్శబ్దంగా నిర్భయంగా చెప్పగలవ్ సుశా! లే ఇంట్లో డ్రామ్ చేస్తా" లేచి ముఖం కడుక్కుని శుభ తెల్లటి చీరకట్టుకుంది. ప్రెషగా ఉన్నా ముఖం వాడినట్టు కనిపించింది శ్రీధర్‌కి.

టాక్సీలో ఆమె పక్కనే కూర్చుని చనువుగా భుజం చుట్టా చేతులేసి "ఒక్కమాటిస్తావా ఘనస్ఫూర్తిగా" అన్నాడు.

"తప్పకుండా" అంది సుశాత

"తన ఒక్కరోజుకి నీఆలోచనల్ని నాకిచ్చేసి ఈ మాత్ర వేసుకునిహాయిగా నిద్రపో! ఉదయమే హాస్పిటల్‌కి మామూలుగా రావాలి"

"అలాగే"

ఆమాంతం ఒక్కసారి గుండెల మీదుగా లాక్కున్నాడు "థ్రిల్లింగ్ థ్రిల్లు అంటూ పడిలేసేడు.

ఇంటిముందు టాక్సీ ఆగింది.

పరశమ్మగారు గేటుదగ్గిరనిలబడి ఉన్నారు.

"ఇదుగోనండి! మీ సుశాత" వస్తానంటూ వెనక్కుయిన తిరిగిచూడకుండా ఆదేటాక్సీలో వెళ్ళిపోయారు.

"రా అమ్మా! అంటూ సుశాతని లోపలికి తీసుకుని వెళ్ళండిమామ్మ పరశమ్మ.

యాంత్రికంగా ఆమెవెంట నడిచింది సుశాత. లోపలంచేసి స్లీపింగ్‌పిల్ వేసుకుని నిద్రపోవడానికి ప్రయత్నించింది. నిద్రావస్థలో శ్రీధర్ స్పర్శ కలవరపాటు కలిగిస్తోంది. అతను తనపిస్తె దాగుంటినపించింది. చూడవీలతలా అతన్ని అల్లుకుపోవాలనే కాంక్ష బలీయమైపోయింది. ఒకసారి అయినా ఆశ తుమైనా పరిమళించాలనిపించింది.

మరోక్షణంలో!

ఛీ! ఏమిటి విపరీతపు ఆలోచనలు. శ్రీధర్ తనవాడవడం కలలోమాట. వాస్తవికంలో అసాధ్యం.

మెల్లిమెల్లిగా నిద్ర లోకి జారిపోయింది. అనిద్రలో కలలు! బంగారు కలలు! తమా శ్రీధర్ కాశ్మీర్, తన్నా కుమారి అంచులతీరాన! అనురాగాల సంగమం!

తెల తెలవారిపోయింది.

నిద్రలేచి అద్దంలో ముఖం చూసుకుంది. వెలిగిపోతుంది. రాత్రి తీయటి కల ఇంకా చెప్పాడుతుంది!.

స్వెటర్‌గా ముస్తాబయి టేబుల్ ముందు కూర్చుని రైటింగ్ పేడ్ తీసుకుంది.

"డియర్ రామకృష్ణా!

నేను నీ సుశాతని! పసిడి రెక్కలు విసిరి కాలం పారిపోయింది. కాలంతో పాటు మనసూ మారింది. నిర్భీకపారి కలుసుకోవాలి. చాలా అర్జంటు! డాక్టర్ శ్రీధర్‌గారి దగ్గర అసిస్టెంటుగా ఉంటున్నాను. అతను పన్నెండుగంటల ప్రాంతాల్లో ఉండడు. నిస్సంకోచంగా నువ్వు నాదగిరికి రావచ్చు. మామూలుగా బాగా నీ సుశాత కోరిక కాదనవని నాకు తెలుసు—నీ సుశా.

ఉత్తరం మడిచి హేండ్‌బేగ్‌లో పెట్టుకుని బయలుదేరింది. కంపౌండరుని పిలిచి ఎల్టిస్రినిటి ఆఫీసులో అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ కివ్వమని చెప్పి శ్రీధర్ ఇంట్లోకి వెళ్ళింది.

క్లుప్తంగా వివరాలు శ్రీధర్‌తో చెప్పింది.

కంపౌండర్ గంటలోపల్లో "అటువంటి చేరువున్న ఇంజనీరు ఎవరూలేరని క్లర్క్‌గా ఒకతను రామకృష్ణ ఉండేవాడని అతనూ వెళ్ళిపోయి చాలాకాలమయిందని చెప్పేరని" చెప్పేడు.

పాతగిరిండీసారి సుశాతకి చాలుగా విన్న శ్రీధర్ నిట్టూర్